క్లుప్తంగా

జాతీయ ట్రెక్కింగ్ క్యాంప్‌కు ఎన్‌సీసీ క్యాడెట్స్



నరసరావుపేట రూరల్: విశాఖ జిల్లా అరకులో జరుగుతున్న ట్రెక్కింగ్ క్యాంప్‌కు నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. గత నెల 24వ తేదీ నుంచి జరుగుతున్న ట్రెక్కింగ్ క్యాంప్‌లో కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్స్ బి.సాయి పవన్, వై.హేమంత్ నాగ్, ఎం.నవీన్‌లు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ట్రెక్కింగ్ నైపుణ్యాలు, అడవిలో సర్వైవల్ టెక్నిక్స్, ఫిజికల్ ఫిట్‌నెస్, టీమ్ వర్క్, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై క్యాడెట్స్ శిక్షణ పొందుతారని వివరించారు. ట్రెక్కింగ్ క్యాంప్‌లో పాల్గొంటున్న క్యాడెట్స్‌ను కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌బాబు, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్‌బాబు తదితరులు అభినందించారు.

రోడ్డు పనులు పరిశీలన



నాదెండ్ల: ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయం సమీపంలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం పరిశీలించారు. అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌తో ఆయన మాట్లాడారు. అనుకున్న సమయానికి నాణ్యతా ప్రమాణాలు తగ్గకుండా పనులు చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం, అవినీతికి చోటు లేకుండా అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. ఆయనతో పాటు మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, టీడీపీ మండల సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, గుర్రం నాగపూర్ణం చంద్రరావు, గట్టినేని రమేష్ పాల్గొన్నారు. సాతులూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పింఛన్లు అందించి వారితో మాట్లాడారు. ఆయన వెంట మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

జీఎస్టీపై అవగాహన

నాదెండ్ల: కేంద్ర ప్రభుత్వం సడలించిన జీఎస్టీతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పంచాయతీ కార్యదర్శి షేక్ అహమ్మద్ చెప్పారు. ఎండుగుంపాలెంలో వ్యాపారులు, స్థానిక ప్రజలకు సవరించిన జీఎస్టీ ప్రయోజనాలు వివరించారు. జీఎస్టీ 2.0 పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



రేమిడిచర్లలో మహిషాసుర మర్దినిగా...



మహిషాసుర మర్దినిగా పార్వతి అమ్మవారు



మహిషాసుర మర్దినిగా బోయపాలెం పార్వతీదేవి



లింగారావుపాలెం శివాలయంలో...



చిలకలూరిపేటలో మహిషాసుర మర్దినిగా...



శావల్యాపురంలో మహిషాసుర మర్దినిగా...



వద్దెంగుంటలో ప్రత్యేక అలంకరణలో...



మహిషాసుర మర్దినిగా కన్యకాపరమేశ్వరి



శివప్రియనగర్ గండి పోచమ్మ ఆలయంలో...




గణపవరం కోదండరామాలయంలో...

మహిషాసుర మర్దినిగా.. జగన్మాత

నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలు ఆలయాల్లో బుధవారం మహర్నవమి సందర్భంగా అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్తలు, దాతలు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మహిళలు సామూహిక పూజల్లో పాల్గొన్నారు.

– యడ్లపాడు /నరసరావుపేట ఈస్ట్ / చిలకలూరిపేట / శావల్యాపురం/ బొల్లాపల్లి / వినుకొండ/ నాదెండ్ల

సీనియర్ సిటిజన్ల హక్కులపై అవగాహన



మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎస్.సత్యశ్రీ

నరసరావుపేట టౌన్: అంతర్జాతీయ సీనియర్ సిటిజన్ల దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని రాఘవేంద్ర వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎస్.సత్యశ్రీ పాల్గొని మాట్లాడారు. సీనియర్ సిటిజన్లు ఆస్తి, కుటుంబ వివాదాలకు ఉచితంగా న్యాయ సహాయం పొందే సౌకర్యం ఉందన్నారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వివిధ శాఖలు, ఎన్జీవోలు సమన్వయంతో పని చేసి హక్కులు, సంక్షేమ పథకాలు అమలు పరచటానికి కృషి చేయాలన్నారు. కుటుంబ సభ్యులతో కలవాలనుకుంటే కలిసే అవకాశం కల్పిస్తామన్నారు. సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ గురించి వివరించారు. వృద్ధాశ్రమంలోని అందిస్తున్న సేవలు, వైద్య సౌకర్యాలను తనిఖీ చేసి, వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొదటి పట్టణ ఎస్ఐ అరుణ, న్యాయవాదులు బ్లెస్సినా, వంకాయలపాటి రవి, సంస్థ నిర్వాహకురాలు కృష్ణకుమారి పాల్గొన్నారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వైద్యశాలను సందర్శించిన కలెక్టర్ కృతిక శుక్లా



బాలింతతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతిక శుక్లా, పక్కన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్: ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే రోగులకు సేవలు అందించటంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా హెచ్చరించారు. బుధవారం ఏరియా వైద్యశాల ప్రసూతి విభాగాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని పీహెచ్‌సీల్లో సమయానికి వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, మరికొన్ని వైద్యశాలల్లో సరైన సేవలు అందటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వైద్యశాలకు వచ్చే రోగులను శ్రద్ధగా చూడాలని, వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. ఫిర్యాదులు రావటంతో ఇప్పటికే ఒక డాక్టర్‌ను సస్పెండ్ చేశామని, ఎక్కడైనా వైద్యులు, సిబ్బంది కొరత ఉంటే నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. నరసరావుపేట ఏరియా వైద్యశాలలో రేడియాలజిస్ట్ లేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రసూతి విభాగం శిథిలావస్థకు చేరిందని, ఆ స్థానంలో ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణానికి గతంలో మంజూరు అయిన నిధులు వెనక్కి వెళ్లాయని, వాటిని తీసుకొచ్చి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి, డీసీ డాక్టర్ ప్రసూన్న, వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి కాబట్టి సమాచారం ఇచ్చి వైద్యశాల తనిఖీకి వచ్చానని, ఈ సారి ఆకస్మిక తనిఖీ ఉంటుందని, సేవల్లో నిర్లక్ష్యం ఉంటే సహించేది లేదని ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్‌ను కలెక్టర్ హెచ్చరించారు. వైరల్ జ్వరాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

నరసరావుపేట టౌన్: ద్విచక్ర వాహనం అపహరణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ హైమారావు బుధవారం తెలిపారు. సత్తెనపల్లి రోడ్డు వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న ఓలేటి మురళీకృష్ణ రోజు మాదిరిగానే తన ద్విచక్ర వాహనాన్ని మంగళవారం రాత్రి ఇంటి ఎదుట నిలిపాడు. బుధవారం ఉదయం చూసేసరికి కనిపించ లేదు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జీఎస్టీ తగ్గింపుతో గణనీయమైన ఆదా



జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ కృతిక శుక్లా

యడ్లపాడు: కేంద్ర ప్రభుత్వ పన్నుల విధానంతో ప్రజలకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్ జరుగుతుందని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. బుధవారం మండల కేంద్రం యడ్లపాడు గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పలు ఇళ్లకు వెళ్లి సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్ కరపత్రాలను పంపిణీ చేసి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. జీఎస్టీ విధానం వల్ల వస్తువుల ధరల తగ్గింపుతో సాధారణ కుటుంబాలు గణనీయమైన ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామంలోని ఐదు గృహాలను సందర్శించి కలెక్టర్ స్వయంగా పెన్షన్ పంపిణీ చేసి, పెన్షన్ పంపిణీలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో మధులత, డీఆర్‌డీవో పీడీ ఝాన్సీరాణి, ఎంపీడీవో హేమలతాదేవి, తహసీల్దార్ విజయశ్రీ ఉన్నారు.

లూథరన్ మూసివేతపై వినతి...

గ్రామంలోని లూథరన్ హైస్కూల్ మూసివేతకు ఎలాంటి భూ మాఫియా లేదని, పాఠశాల దాతల వారసులు, గ్రామ పెద్దలు కలెక్టర్‌కు విన్నవించారు. బుధవారం గ్రామానికి వచ్చిన కలెక్టర్‌కు వినతిని అందించారు. ఆర్డీవో మధులత స్వయంగా విచారణ చేసి ఎలాంటి భూ మాఫియా లేదంటూ తేల్చి చెప్పిన విషయాన్ని ఆర్డీవో సమక్షంలో వారు గుర్తు చేశారు. ఆర్‌డీఓ మధులతను వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ పాఠశాల విషయంపై పరిశీలిస్తామని కమిటీ సభ్యులకు తెలిపారు.

ముగిసిన వైద్య శిబిరాలు

యడ్లపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్నవ, తుర్లపాడు గ్రామాలలో 'స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్' చివరి రోజు కార్యక్రమం జరిగింది. ఈ వైద్య శిబిరాల్లో ఉన్నవలో 76 మందికి, తుర్లపాడులో 68 మందికి కాన్సర్ స్క్రీనింగ్, షుగర్, బీపీ, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. గర్భిణులకు టీటీ వ్యాక్సిన్, ఐరన్, కాల్షియం మాత్రలను పంపిణీ చేశారు. పీఎంజేఏవై కార్డులు, వయోవందన కార్డులను ఆన్‌లైన్ చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సీహెచ్‌వో పున్నారావు, వైద్య సిబ్బంది, ఆయా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



















సాక్షి క్లాసిఫైడ్స్



EDUCATION

ADMISSIONS

■ Admissions Online-Phase-2, BA Hist or Spl Eng B.Com Comp App, B.Sc AI/Csc, PLNM Degree College, 9177408565

■ Join B.Sc Ai / CSc over 60%, Maths in 10+2 get 5000 fee discount Join M.Com/ MA Eng/MSW by 6/10, 3000 fee dis, 9177408565

COMPUTER EDUCATION

■ నిరుద్యోగ M/F లకు Govt. ద్వారా ఉచితంగా కంప్యూటర్, TALLY, స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సులు నేర్పించి జాబ్ కల్పించబడును. ఫ్రీ హాస్టల్, ఫ్రీ మీల్స్ మరియు స్టైఫండ్ కలదు. సంప్రదించండి సెల్ : 9493449782.

REAL ESTATE

■ గుంటూరు NH16 వద్ద 1000 Sft 2BHK న్యూ ఫ్లాట్ 22ల, కంతేరు, లాం, జొన్నలగడ్డ CRDA గ॥ 20, 23 వేలు స్పాట్ రిజిస్ట్రేషన్. 83418 39704

■ దసరా శుభాకాంక్షలు, గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ఫ్లాట్స్ & UDA అప్రూవ్ ఫ్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మస్తాం అలీఖాన్. 9848986831

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైనా ఫ్లాట్స్ అ/కొ. సంప్ర: జనచైతన్య ఫ్లాట్స్ మా ప్రత్యేకత. 73823 96677

PLOT FOR SALE

■ తూర్పు ఫేస్ గల 276 చ॥గ॥ ఫ్లాట్ గుంటూరు, కాకాని రోడ్డులో విజేత పేపర్ మిల్లు ఎదురు రోడ్‌లో ఇండియన్ గ్యాస్ గోడౌన్ దగ్గరలో కలదు. 9177125874, 9963674348

■ రెసిడెన్షియల్‌తో పాటు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పల్నాడు జిల్లా చిలకలూరిపేట బైపాస్‌కు దగ్గరలో DTCP అప్రూవ్ స్థలాలు అమ్మబడును కలవు.చ.గ.రూ.4000/-మాత్రమే.9701689312

TOLET COMMERCIAL

■ మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్ ఫేస్-12 రోడ్ కార్నర్ బిట్, 1వ ఫ్లోర్, 2 షాప్స్ అద్దెకు ఇవ్వబడును. జస్ట్ బేక్ పైన. గోరంట్ల. 8639356174

SERVICES

DOCUMENT MISSING

■ గుంటూరు సిటీ, అంకిరెడ్డిపాలెం, వెంగళాయ పాలెం గ్రామం డి.నెం. 14-72ఎ, బొమ్మన బోయిన హరిబాబు గారి భార్య బొమ్మనబోయిన వెంకట సుబ్బమ్మ అనునేను నా పేరున ఫిరంగిపురం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టరు కాబడిన ద.నెం.2627/2007 ఒరిజినల్ మరియు దాని లింకు దస్తావేజు నెం. 255/2007 ఒరిజినల్ లను మా ఇంటి నుండి నల్లపాడు జిరాక్సు షాపుకు బైక్‌పై వెళుతుండగా మార్గమధ్యలో పోయినవి. దొరికిన వారు సంప్ర॥ 7995991183

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ 5సం॥ గ్యారంటీ AN IS O 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ, లాస్టర్ పేస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

■ Wanted Lady Primary teachers Hindi, English, Science, Computer and admin. Apple Techno School, Krishna Babu Nagar, Gujjanagundla, Guntur. 6301036083

■ Wanted B or D pharmacy candidates to work in a pharmacy in guntur city, pci registration mandatory. 6300975241

■ ప్రభావతి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్ వెంటనే కావలెను. (Female) ఆకర్షణీయమైన జీతం కలదు. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే సంప్ర॥ 8886818188

■ గుంటూరు ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్, రూమ్ బాయ్స్, హౌస్ కీపింగ్ వర్కర్స్ కావలెను. 8247814976, 9010042973

■ గుంటూరు జిల్లాలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డులు, ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. వయస్సు: 50సం॥లోపు మంచి జీతం. 9030132251, 8247814976



■ కేర్ టేకర్స్, నర్సులు కావలెను. విజయవాడలో ప్రముఖ హోమ్‌కేర్ ఆఫీస్ కి ఇంటి వద్దనే ఉండి పెద్దవారిని చూసుకొనుటకు అనుభవంగల స్టాఫ్ కావలెను. ✆ 916083 5559, 99121 15559

■ ఉమా సిల్వర్ ఆర్టికల్స్‌కు దేశభక్తి భావాలు కలిగిన మహిళలకు, ఉద్యోగ అవకాశం. Qlf : P.G., MBA, MCA & అనుభవం. వయస్సు : 25-35 సం॥లోపు జీతం : 20,000 - 30,000/- Prop. : R.R.గాంధీ నాగరాజ ✆ 94417 52167, 86393 75807




గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశేషంగా పరిశీలించిన పెద్ద ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి ఎంతో మేలు: ఏవో

యడ్లపాడు: వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్న పేద, మధ్య తరగతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 కార్యక్రమంపై కారుచోల గ్రామంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏవో ఎ.హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు. సామాన్య ప్రజలకు ఊరట, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలను ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ సంస్కరణల ద్వారా సాగు యాంత్రీకరణ పరికరాలపై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందన్నారు. పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఏఈఓ జీవన్‌నాయక్, పశు సంవర్ధక శాఖ సహాయకురాలు శ్రీలక్ష్మి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు



నాదెండ్ల: నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ బుధవారం సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. సచివాలయ సిబ్బందికి ఇంటింటి సర్వే పనుల నుంచి విముక్తి కల్పించాలని, ప్రొబేషన్ బకాయిలను చెల్లించాలని, మాతృశాఖలకు విలీనం చేయాలంటూ ఇప్పటికే ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పలుమార్లు విధులకు హాజరవుతూ మధ్యాహ్న సమయాల్లో ఎంపీడీవోకు వినతి పత్రాలు సమర్పించిన విషయం విదితమే. ఇక నుంచి సర్వేలు, పెన్షన్ల పంపిణీ చేయమంటూ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ఈ మేరకు ఎండుగుంపాలెంలో నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.